***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 30 మార్చి, 2022.**

## పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలి - వామపక్షాల డిమాండ్
## రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు

రాష్ట్ర ప్రజలపై 4,300 కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ ఛార్జీల భారం మోపడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. నిరుపేదలతో సహా గృహ వినియోగదారులపై ఛార్జీలు విపరీతంగా పెంచడం దారుణం. ఇప్పుడు నెలకు 30 యూనిట్లు వాడే వినియోగదారు ఇంధన చార్జీగా రూ. 43.50 పైసలు చెల్లిస్తుంటే ఇకపై రూ. 57 చెల్లించాలి. కాబట్టి నిరుపేదలపై 31 శాతానికి పైగా అదనపు భారం పడిందన్నమాట. అదే 75 యూనిట్లు వాడే వారు ఇప్పుడు 137.50 చెల్లిస్తుంటే.. ఇకపై రూ. 192 కట్టాలి. అంటే వారికి పెంపుదల 40శాతం. నెలకు 400 యూనిట్లు వాడేవారు ప్రస్తుతం రూ. 2,345 చెల్లిస్తుంటే ఇకపై రూ. 2548 మాత్రమే కట్టాలి. అంటే వారికి పెరుగుదల ఒక్క శాతం కూడా లేదు. ఆపై వాడేవారికి ఇంకా తక్కువ. క్రాస్ సబ్సిడీ విధానం వద్దంటున్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇలా అమలు చేయడం అమానుషం. నిరుపేదల నుండి భారీ మొత్తాలను వసూలు చేసే ఈ టారిఫ్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. 300 యూనిట్లు లోపల వినియోగించే వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించినందున వారందరికీ పాత చార్జీలనే వర్తింపజేయాలి.

సర్దుబాటు ఛార్జీల పేరిట రూ. 2,900 కోట్లు వడ్డించడం దారుణం. అది కూడా 36 నెలలపాటు అంటే రానున్న మూడేళ్లకు సంబంధించిన అదనపు ఛార్జీలను ఇప్పుడే ఏపిఇఆర్‌సి వడ్డించిందన్నమాట. ట్రూఅప్ ఛార్జీలకు మారుపేరుగా ఈ పంపిణీ వ్యాపార సర్దుబాటు పేరిట భారం వేయడాన్ని విరమించుకోవాలి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.

విద్యుత్ ఛార్జీల పెంపుదలకు నిరసనగా రేపు (31 మార్చి, 2022) రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ